నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

మంగళవారం 14 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 14, 2023 | HYDERABAD | పేజీలు PAGES : 16




**సదర్ సంబురం :** ఖైరతాబాద్ బడా గణేశ్ వద్ద సదర్ ఉత్సవాల్లో మహిష విన్యాసం



**పరిగి జన తరంగం :** వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కులకచర్లలో సోమవారం మంత్రి కేటీఆర్ రోడ్ షోకు హాజరైన అశేష జనవాహిని

6

# 24 గంటలు.. తాగునీరు



## పైలట్ ప్రాజెక్టుగా సనత్‌నగర్ నియోజకవర్గం



ఎస్వీఐటీ ఆడిటోరియంలో జరిగిన సనత్‌నగర్ బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి కేటీఆర్

### నగరంలో తాగునీటి సరఫరాకు నాదే బాధ్యత

### వచ్చేది మన ప్రభుత్వమే.. మళ్లీ కేసీఆరే సీఎం..

- మరో లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం
- పొలిటికల్ టూరిస్టులను నమ్మొద్దు
- ఇంటింటికీ వెళ్లండి.. పోలింగ్ శాతం పెంచండి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

2

**నగరంలో ప్రజలకు 24 గంటల తాగునీరు** అందించే విధంగా చూసే బాధ్యత తాను చూసుకుంటానని, సనత్‌నగర్‌లోనే పైలెట్ ప్రాజెక్టు ప్రారంభిస్తామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. సికింద్రాబాద్‌లోని ఎస్వీఐటీ ఆడిటోరియంలో సోమవారం సనత్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సభ్యుల సమావేశానికి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. మళ్లీ కేసీఆరే సీఎం అని స్పష్టం చేశారు. మూడోసారి అధికారంలోకి రాగానే నగరంలో మరో లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేపడతామన్నారు. పొలిటికల్ టూరిస్టులను నమ్మొద్దని.. బూత్ కమిటీ సభ్యులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలన్నారు. నగరంలో పోలింగ్ శాతం పెంచాలని, తలసానిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**- సిటీబ్యూరో, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ)/మారేడ్‌పల్లి**



## యంగ్ తరంగ్

- గ్రేటర్ ఓటర్లలో సగం యువతరమే
- మూడు జిల్లాల పరిధిలోని మొత్తం ఓటర్లు 1,08,78,564
- 18-39 మధ్య వయస్కులు 49.39 శాతం మంది
- అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 51 శాతం మంది
- మేడ్చల్‌లో 48.92 శాతం... హైదరాబాద్‌లో 40.26 శాతం
- మూడు జిల్లాల పరిధిలో 48.46% మంది మహిళా ఓటర్లు

16



## అపార్ట్‌మెంట్లో అగ్నికీలలు

- నాంపల్లి బజార్‌ఘాట్‌లో ఘోర ప్రమాదం
- 9 మంది మృతి.. తీవ్ర గాయాలతో మరొకరు
- గ్రౌండ్ ఫ్లోర్‌లో అనధికారిక కెమికల్ గోడౌన్
- షార్ట్ సర్క్యూటే కారణమా?
- పటాకులు కాల్చడంతోనే ప్రమాదం..!
- పోలీసుల విచారణలో ప్రాథమిక నిర్ధారణ

14